


## అత్యంత వైభవంగా ప్రారంభమైన శ్రీ వీరాంజనేయస్వామి ఉత్సవాలు



**కావలి రూరల్, మే 13 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు జాతీయ రహదారి పక్కన వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం నందు ఈ నెల 12వ తేది నుండి 16వ తేది వరకు హనుమత్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం కమిటీ బాధ్యులు దేవి రమేషాచార్యులు, పోతుగంటి శ్రీధర్, గుత్తికొండ కిషోర్‌బాబు, మట్టా వెంకట శివసుబ్రహ్మణ్యంలు తెలిపారు. శనివారం శ్రీ వీరాంజనేయస్వామికి ఉదయం విష్వకేశన పూజ, పుణ్యాహం, నిత్య హోమం, స్వామి వారి మూలమంత్ర హోమాలు, 10 గంటల నుండి లక్ష మల్లెల సింధూరం, తమలపాకులతో స్వామి వారికి లక్ష మల్లె పూలార్చన, స్వామి వారి మూలమంత్ర హోమాలు, సాయంత్రం స్వామి వారికి చందనముతో అలంకారం, అర్చన, నైవేద్యం, ప్రసాద వితరణ, రాత్రి 8 గంటలకు పల్లకీ సేవ మహోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా మాల్యా గిరిధర్‌రెడ్డి, కామాక్షి దంపతులు, కావలి ఇందిరా సీడ్స్, ఫైప్ ఇండస్ట్రీ వారు వ్యవహరించారు.

## బాలయోగి గురుకుల పాఠశాలను పరిశీలించిన డిబిసి



**బుచ్చి మే 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రామచంద్రాపురంలో వున్న బాలయోగి గురుకుల పాఠశాలను జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వై.వె ంకటయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇంటర్, పదో తరగతిలో ఫైల్ అయిన విద్యార్థులకు పరీక్షలు వ్రాయించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫైల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట గురుకుల పాఠశాల ప్రిన్సిఫల్, సిబ్బంది ఉన్నారు.

## జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో 202 కేసులు పరిష్కారం




**కావలి, మే 13 ప్రభాతవార్త** జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను ఉపయోగించుకొని రాజీపడి కేసులను సత్వరం పరిష్కరించుకోవచ్చునని, రాజీ మార్గమే రాజమార్గమని కావలి మండల లోక్‌అదాలత్ ఛైర్‌పర్సన్ , సీనియర్ సివిల్ జడ్జి శోభ తెలిపారు. కావలి కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో 202 సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కారానికి నోచుకున్నాయి. ఈ సందర్భంగా న్యాయమూర్తి శోభ మాట్లాడారు. సత్వర కేసుల న్యాయానికి లోక్‌అదాలత్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ మెగా లోక్‌అదాలత్‌లో రాజీపడిన సివిల్ కేసుల్లో 42, 29,100 రూపాయలు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి వరలక్ష్మి మాట్లాడుతూ కక్షదారులు లోక్‌అదాలత్‌ను ఉపయోగించుకొని తమ కేసుల్ని అప్పీలు లేకుండా పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కావలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ.వి.రామిరెడ్డి, మాజీ అధ్యక్షుడు కాటా సురేంద్రరెడ్డి, ఎజిపి యం.వి.సుబ్బానాయుడు, సీనియర్ న్యాయవాదులు ఎస్.ఎక్స్.కెనడీ, లోక్‌అదాలత్ సభ్యులు జాకీర్‌హుస్సేన్, కట్టా రాము, యం.మాలకొండారెడ్డి, సీనియర్ న్యాయవాది దేవరపల్లి వేణుగోపాల్‌రెడ్డి, ఎ.జగన్మోహన్‌రావు, మల్లికార్జునరావు, పి.వి.రమణారెడ్డి, ఆర్.నాగేంద్రబాబు, పి.సునీల్‌కుమార్ సింగ్, పి.శ్రీనివాసమూర్తి, అభిషేక్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎన్.రిషికుమార్, శ్రీదేవి, కోర్టు సిబ్బంది, కావలి స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## సంఘీబావ యాత్రను జయప్రదం చేయండి

**సంగం మే 13 ప్రభాతవార్త** ఈనెల 15 నాటికి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు మైలురాయి చేరుకుంటున్న సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీ కన్నబాబు ఆద్వర్యంలో ఆత్మకూరు మండల దేవూరు గ్రామం నుండి సంఘీభావ పాదయాత్ర మొదలౌతుందని మండల టిడిపి నాయకులు గుళ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. అశ్వనీపురం, నువ్వురుపాడు గ్రామాల మీదుగా ఆత్మకూరు పట్టణంలోని బస్టాండ్ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీబావ యాత్ర జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి తెలుగుదేశం నాయకులు, ఎన్‌టిఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఆదానీ ఫౌండేషన్ సహాయం చేయడంతో వ్యాపారవేత్తగా మారిన మేరీ



**ముత్తుకూరు, మే13, ప్రభాతవార్త** మహిళ ఆర్థిక కార్యకలాపాలను నిర్వహించే నైపుణ్యాన్ని సంపాదించినట్లయితే ఆమె ఆదాయాన్ని సంపాదించడానికి ఒక మార్గం తెరవబడుతుంది. తద్వారా ఆమె, కుటుంబం ఆర్థిక, సామాజిక భద్రతపై విశ్వాసం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో ముత్తుకూరు గ్రామంలోని ఓ కుగ్రామానికి ఎందిన సోగా మేరీ సాధికారత కలిగిన మహిళ. మేరీకి వివాహమై 3సంవత్సరాలు, ఆమెకు ఓ కుమారుడు. ఆమె షెడ్యూల్ తెగ కమ్యునిటీకి చెందినది. ఆదానీ ఫౌండేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం మేరీకి సహాయం చేసింది. ఆదానీ ఫౌండేషన్ అవసరమైన మెటీరియల్స్, పరికరాలను పెద్దమొత్తంలో కొనుగోలు చేసి హస్తకళా వస్తువుల తయారీ అమ్మకం యొక్క మైక్రో ఎంటర్‌ప్రైజ్‌ను ప్రారంభించడానికి మెటీరియలన్నింటినీ ఇచ్చింది. ఆదానీ ఫౌండేషన్ మద్దతు పొందిన తర్వాత మేరీ హస్తకళా వస్తువులను తయారు చేయడం ద్వారా నెలకు 4వేల రూపా యల లాభాన్ని పొందుతొంది. నెలకు 2వేలు పొదుపు చేయడం ప్రారంభించింది. ప్లాస్టిక్ వైర్ మిక్స్‌డ్ బుట్టలు, లైట్‌కవర్, ట్రేలు మొదలైనవి తయారు చేస్తూ భవిష్యత్తు సామాజిక, ఆర్థిక భద్రతకోసం సహాయపడిందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## నేడు హనుమజ్జయంతి



**బుచ్చి మే 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలకం పంచాయి తీలో ఈ నెల 14 న హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. శ్రీవేణుగోపాలస్వామి వారి దేవస్థానం నందు కొలువైవున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో హనుమజ్జయంతి వేడుకలు ఘ నంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రెసిడెంట్ ఇమ్మడి శెట్టి గోవిందయ్య, సె క్రటరీ తెల్లనాకుల సుబ్బారావు తెలిపారు. స్వామి వారికి అభిషేకాలు, ఆకుపూజ, సహస్రనామ పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## జగనన్న కాలనీలు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు కృషి

**బుచ్చి మే 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం పురపాలక సంఘం పరిధిలోని ప్రభుత్వ చేపట్టిన జగనన్న కాలనీలో నగర కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి సిబ్బంది కాంట్రాక్టర్లతో నిర్మాణం పనులు పరిశీలించారు. పెద్దూరు లేవుట్‌లో మౌళిక వసతుల కల్పన, నిర్మాణ శైలి, నాణ్యతా ప్రమాణాలు పరిశీలించారు. అనంతరం లబ్దిదారులతో సమావేశం ఏర్పాటు చేసి ఇటుక, సిమెంట్, ఇసుక, ఇనుము, సకాలంలో అందుతున్నాయా లేదా వాటి నాణ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులు అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ,కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు నిత్యం లేవుట్లలో నిర్మాణ శైలిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్లు నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.

# జగనన్న విద్యాకానుక పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ



**సీతారామపురం మే 13 ప్రభాతవార్త** జగనన్న విద్యాకానుక కిట్లు నాణ్యంగా ఉండాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. శనివారం మండలంలో ఆయన పర్యటించి ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న విదా ్యకానుక స్టాకు పాయింట్‌ను ఆయన పరిశీలించారు. విద్యాకానుక ద్వారా విద్యార్థులకు అందిస్తున్న యూనిఫాం, బ్యాగ్, నోట్‌బుక్స్ టెస్ట్‌బుక్ బెల్ట్, షూలాంటి 7 రకాల వస్తువులను ఆయన పరిశీలించారు.

మండలానికి అందిన జీవికె కిట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చెబుతున విధంగా నాణ్యమైన వస్తువులను విద్యార్థులకు అందించాలని జగనన్న విద్యాకానుకకిట్ వస్తువులను పంపిణి చేస్తున్న సిబ్బందికి ఫోన్ చేసి అసహనం వ్యక్తం చేశారు. అనంతరం బసినేనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. నాడు-నేడు ద్వారా పాఠశాల యొక్క రూపురేఖలు మార్చాలని విద్యార్థిని విద్యార్థులకు అందమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉపాధ్యాయులు విద్యాను అందిస్తేనే వారికి మెరుగైన విద్య అందుతుందని తెలిపారు.

ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి గంగాభవానీ ,ఆర్‌జెడి సుబ్బారావు, ఎపిసి ఉషారాణి, ఎంఇఒ మస్తాన్‌వలి, ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్‌ఎం రహిమాన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ వైబోగం



**వరికుంటపాడు మే 13 ప్రభాతవార్త** ముత్యాల తలంబ్రాలు,,,,,, మంగళవాయిద్యాలు...... పండితుల వేదమంత్రోచ్ఛరణ నడుమ శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండగగా జరిగింది. మూడు రోజులుగా తిమ్మారెడ్డిపల్లిలో జరుగుతున్న సీతారాముల ఉత్సవాలలో భాగంగా శనివారం అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మేడిద నారాయణమ్మ వెంకటేశ్వర్లు దంపతుల ఆద్వర్యంలో వేద మంత్రోచ్ఛరణ మద్య కళ్యాణం నిర్వహించారు. కన్యాదానం, కంకణాల దరింపు, జిలకర్రా బెల్లం వంటి ఆచారాలు పాటిస్తు వేదపండితులు సీతమ్మ మెడిలో తాళిబొట్టును వేసి కళ్యాణం నిర్వహించారు. అనంతరం సీతారాములకు ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ఈకళ్యాణం వీక్షించడానికి గ్రామస్తులతోపాటు సూదూర ప్రాంతాలకు వెల్లిన స్దానికులు కూడా తిరిగి వచ్చి స్వామి వారి కళ్యాణం తిలకించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా మేడిద శ్రీనివాసులు, మేడిద చంద్రశేఖర్, మేడిద పుల్లయ్య, మేదిద నారాయణ, మేడిద చంద్రశేకర్, మల్లెల శివా, వెంకటరాయుడు, వెంకటేశ్వర్లు, జోన్నలగడ్డ కేశవులు తదితరులు వ్యవహారించారు.

## కొండబిట్రగుంటలో శ్రీ ప్రసన్నుడి గరుడ సేవ

**బిట్రగుంట, మే 13 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కలిగిరి మండలం పోలంపాడు గ్రామానికి చెందిన మొక్కా వెంకటేశ్వర్లు దంపతుల ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్నుడి గరుడ సేవ కనులవిందుగా జరిగింది. ఈ గరుడ సేవని వీక్షించేందుకు బ క్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీవారి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. అలాగే వరుస సెలవులు రావడంతో దేవస్థానం లో భక్తుల రద్దీఎక్కువుగా వుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.రాధాకృష్ణ వసతి ఏర్పాట్లు చేశారు.



# సియం జగనన్న రాకతో కావలి అభివృద్ధికి పెద్దపీట



**కావలి, మే 13 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కావలికి రావడం వల్ల కావలి నియోజకవర్గం మరింతగా అభివృద్ధి పథం వైపు పరుగులు తీస్తుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం కావలి ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి జగనన్న 150 కోట్ల రూపాయలు అక్కడికక్కడే మంజూరు చేయడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఇదే కాకుండా ఇంకా అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు సియం అంగీకరించారన్నారు. జగనన్న కావలిలో వరాల జల్లు కురిపించడం ప్రజలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారన్నారు. జగనన్న సభకు 50 వేల మంది జనం రావడం జరిగిందన్నారు. జగనన్న మీద అభిమానమే అందుకు నిదర్శనమన్నారు. అధికారులు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు అందరూ సమన్వయంతో పనిచేయడం వల్లే పెద్దగా విజయవంతమైందన్నారు. రానున్న ఎన్నికలలో 175కి 175 సీట్లు జగనన్నకు పట్టంకట్టేందుకు ప్రజలు సిద్దంగా వున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డేనని అన్నారు. ఈ సమావేశంలో కావలి ఎయంసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కనమర్లపూడి వెంకట నారాయణ, వందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, తిరివీధి ప్రసాద్, మండలి కృష్ణారావు, కలికి శ్రీహరిరెడ్డి, కుందుర్తి సోదరులు, దామిశెట్టి సుధీర్‌నాయుడు, తాళ్ళూరు ప్రసాద్‌నాయుడు, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

# కోనలో వైభవంగా నృసింహుని కళ్యాణ మహోత్సవం





**పెంచలకోన(రాపూరు), మే13 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల అనంతరం వచ్చిన తోలి శనివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు కోనకు చేరుకోని స్వామి వారి దర్శనానికి భారుల తీరారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తుల గోవింద నామస్మరణలతో కోన మారుమోగిపోయింది. ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి ములవిరాట్‌కు అభిషేకం, గోపూజ, స్వామి వారికి పూలంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి కళ్యాణ మండపంలో స్వామి వారికి ఉభయదేవేరులతో వేదమంత్రోచ్ఛరణల మద్య వేదపండితులు కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి కోనలో తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన వసతి ఏర్పాట్లను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి పర్యవేక్షించారు.

# పురుషామృగవాహనంపై దర్శనమిచ్చిన కామాక్షితాయి



**బుచ్చి మే 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో కొలువైవున్న శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి. ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత వైభవంగా పురుషామృగవాహనోత్సవం జరిగింది. పురుషామృగవాహనానికి ఒక ప్రత్యేకత ఉంది. పరమేశ్వరుడికి అత్యంత పీతపాత్రమైనది మల్లికార్జునస్వామి వారికి కామాక్షితాయి ఇష్టమైనది వురుషామృగవావానం. వరమశివుడికి పురుషామృగుడు పరమభక్తుడు ఆయన హిమాలయాలలో తపస్సు చేసుకునేవాడు. ఆయన తలమాత్రమే మానవకారంలో ఉంటుంది. మిగిలిన శరీరం అంతా మృగం ఆకారంలో ఉంటుంది. ఆయన తోకకున్న జుట్టు చాలా శక్తివంతమైనది. ఒకానొక సమయంలో ధర్మరాజు రాజసూయ యాగం చేసి వచ్చిన అతిధులందరికి బంగారు పళ్ళెంలో భోజనం పెట్టాలని సంకల్పిస్తాడు. కానీ ఖజానాలో అంత ధనం ఉండదు. ఆయన శ్రీకృష్ణుడిని ఎలా చేయాలని అడుగుతాడు. అప్పుడు శ్రీకృష్ణుడు ధర్మరాజుకి ఈ విధంగా చెప్పాడు. హిమాలయాల్లో పరమశివుని భక్తుడు పురుషామృగుడు ఉన్నాడని ఆయనకు లక్ష ఏనుగుల బలం ఉందని ఆయన వెనుక వైపు ఉన్న తోక వెంట్రుకలు తీసుకొని వసే ్త అందరికీ బంగారు పళ్ళెంలో భోజనం వడ్డించవచ్చని చెబుతాడు. వెయ్యి ఏనుగుల బలం ఉన్న భీముడు హిమాలయాలకు వెళ్ళి పురుషామృగుడి వెంట్రుకలు దొంగిలించుకొని తీసుకొని వస్తుండగా పురుషామృగుడు ఆయనను తరుముకుంటాడు. భీముడు రాజసూయ యాగం చేస్తున్న ప్రదేశానికి వచ్చి ఒక కాలు ద్వారం లోపల మరొక కాలు ద్వారం వెలుపల ఉంచిన వెంటనే పురుషామృగుడు ఆయనను పట్టుకుంటాడు. ధర్మరాజా నీ తమ్ముడు చేసిన తప్పుకు శిక్ష ఏమిటి? అని ప్రశ్నస్తాడు. వెంటనే ధర్మరాజు సగం బయట ఉన్న నా తమ్ముడి శరీరాన్ని తీసుకోమని చెబుతాడు. ఆ సమాధానానికి తృప్తి చెందిన పురుషామృగుడు ధర్మరాజా నీ సమాధానానికి తృప్తి చెందా. నేను కూడా రాజసూయ యాగంలో సహకరిస్తానని చెబుతాడు. ఆ సమయంలో శ్రీకృష్ణుడి పరమశివుని రూపంలో దర్శనమివ్వడంతో పురుషామృగుడు పరవశించి పోతాడు. ధర్మరాజు అందరికీ బంగారు పళ్ళెంలో భోజనం పెడుతాడు. అంతటి గొప్ప మహనీయుడు (పురుషామృగుడు) వాహనం గ్రామోత్సవంలో గ్రామంలో తిరిగితే కరువుకాటకాలు పోయి ప్రజలందరూ సుభీక్షంగా ఉంటారన్నది పురాణ కథ. శ్రీమల్లికార్జున స్వామికి (పరమశివుడికి) శ్రీకామాక్షితాయికి (పార్వతీదేవికి) అత్యంత ప్రీతిపాత్రమైన పురుషామృగ వాహనోత్సవం శనివారం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా చిక్కుడు వెంకట కృష్ణానంద ప్రసాద్ వ్యవహారించారు. తిరుచా ఉత్సవానికి కీర్తిశేషులు వి.వి సుబ్రమణ్యం కుటుంబసభ్యులు వ్యవహారించారు.

**నేడు సింహ వాహనోత్సవం**

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహోత్సవాలలో భాగంగా నేడు సింహవాహనోత్సవం నిర్వహించనున్నారు. ఈకార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ఛైర్మెన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు పిలుపునిచ్చా ్చరు. కార్యక్రమాలను పాలక మండలి సభ్యులు తిరువాయి పాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, తిరుమూరు సుప్రజ, బట్టేపాటి విజయమ్మ, ఆమూలరు విమల, గుంటూరు కామేశ్వరీ, కాగొల్లు పద్మ, ముంగర శివకుమార్, శ్రీశైలం శశిశేఖర్‌శర్మ పర్యవేక్షిస్తున్నారు

## కొత్తూరులో ఘనంగా సీతారామ కళ్యాణం



**బిట్రగుంట, మే 13 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని కొత్తూరు గ్రామం లో శనివారం శ్రీ సీతారామ దేవస్థానం నందు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వ హిం చారు. ఈ నెల 12 నుండి 14వ తేది వరకు జరుగు ఉత్సవాలలో భాగంగా ఈ కళ్యాణ నిర్వహణ జరి గింది. కళ్యాణానికి ఉభయకర్తలుగా బొడ్డు ప్రభాకర్‌రెడ్డి దంపతులు వ్యవహరించగా అన్నదానానికి ఉభ యకర్తలుగా పందిటి శ్రీనివాసులు దంపతులు వ్యవహరించారు. అనంతరం గ్రామోత్సవం జరిగింది.

## సింగిల్‌ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుపై ప్రజల హర్షం



**వింజమూరు,మే13ప్రభాతవార్త:** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన మినరల్‌వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి కాలనీవాసులు తమ కరెంట్ కష్టాలను వివరించారు. స్పందించిన వేమిరెడ్డి 10రోజుల్లోనే సింగిల్‌పేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దాంతో ఆప్రాంతవాసులు వేమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కేసులతో వేధిస్తున్నారు



**నెల్లూరు మే 13, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీమంత్రి పొంగూరు.నారాయణ రాజకీయాలకు దూరం కాలేదని కావాలనే వైసీపీ నేతలు కేసులతో వేధిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. శనివారం నగరంలోని 49వ డివిజనులో టీడీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కప్పిర.శ్రీనివాసులురెడ్డి, ఖాధర్‌బాష ఆధ్వర్యంలో దాదాపు వందమంది టీడీపీలో చేరారు. వారిని సాదరంగా కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, తాళ్ళపాక.అనూరాధ, మామిడాల.మధులు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ అనిల్ అక్రమాలు, కుట్రలపై తీవ్రస్థాయిలో విమర్శించారు. నిద్ర లేచినప్పటి నుండి పొంగూరు.నారాయణపై దొంగ కేసులు పెట్టించి ఆయన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. నారాయణ కష్టపడే వ్యక్తని నగర ప్రజలకు అది తెలుసన్నారు. ఆయనను ప్రజలకు దూరం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సర్వేపల్లి కాలువ పూర్తి చేయలేని దద్దమ్మ అనిల్ అని ఎద్దేవా చేశారు. తాము అనేక అభివృద్ధి పనులు చేస్తే, వాటిని పూర్తి చేయ్యలేక చేతులు ఎత్తేశాడని అని, భగత్‌సింగ్‌కాలనీ వద్ద వాల్ కడతానని, శంఖుస్థాపన చేసి నిధులు విడుదల చేయించుకోలేకపోయాడని దుయ్యబట్టారు. ఇలాంటి పనికిమాలిన ఎమ్మెల్యే నగర ప్రజలకు అవసరమాని శ్రీనివాసులు అన్నారు. నగరంలో టీడీపీ తిరుగులేని మెజార్టీతో గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కప్పిర.రేవతి, పిట్టి.సత్యనాగేశ్వరరావు, ప్రశాంత్, ఇక్బాల్, బాబుగౌడ్, కమ్మ.కళ్యాణి, నారా.శ్రీనివాసులునాయుడు, కేపీ.చౌదరి, అల్లాబక్షు, కరిముల్లా, గోపి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పరిస్థితులపై మెట్టుకూరు చర్చ



**సీతారామపురం మే 13 ప్రభాతవార్త** సీతారామపురం మండలానికి సంబంధించిన రాజకీయ పరిస్థితులపై ఉదయగిరి వైసిపి నియోజకవర్గ పరిశీలకుడు మెట్టుకూరు ధనుంజయరెడ్డితో శనివారం రాష్ట్ర బిసి కార్పోరే షన్ డైరక్టర్ మండల వైసిపి సీనియర్ నాయకుడు పిసి అల్లూరు రాజు చర్చించారు. శనివారం దుత్తలూరు కేంద్రంగా నియోజకవర్గ వైసిపి నాయకులతో మెట్టుకూరు దనుంజయరెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సీతారామపురం మండలానికి చెందిన వైసిపి సీనియర్‌నాయకుడుపిసి అల్లూరు రాజు పాల్గొని ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పధకం పేద ప్రజలకు ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పధకాలు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను స్థానిక నాయకులు అడిగి తెలుసుకుంటు పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకొని రాబోయే ఎన్నికలలో మరోసారి వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించుకునేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు.

## మాలకొండ ఆదాయం రూ.14.92లక్షలు

**వలేటివారిపాలెం మే 13, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం నెల్లూరు జిల్లా ఎస్పీ డా॥ తిరుమలేశ్వరరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ ఏసీ కె.బి.శ్రీనివాసరావు, కందుకూరు డీఎస్పీ రామచంద్రన్, గుడ్లూరు సీఐ సుబ్బారావు, వలేటివారిపాలెం ఎస్సై మహేంద్రనాయక్ తదితరులు ఘనంగా స్వాగతించారు. ఆలయ పూజారులు మంగళవాయిద్యాలు,వేదమంత్రాల మధ్య ఎస్పీని సాదరంగా ఆహ్వానించారు. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ శంకర్ ఎస్పీ దంపతులతోపాటు కుటుంబసభ్యులుచే ప్రత్యేకపూజలు చేయించారు.

**మాలకొండ ఆదాయం 14లక్షలు:**

భక్తులు సందర్శనతో సా ్వమివారికి రూ.14,95,797ల మేర ఆదాయం సమకూరింది.అష్టోత్తర పూజల వలన రూ.8,350లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.28,520లు, వివాహాల నిర్వహణ వలన రూ.11,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.80,000లు,వాహనపూజల వలన రూ.4,960లు, ప్రత్యేకదర్శనం రూ.4,73,700లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.800లు,రూముల అద్దెలు రూ.36,090లు,కవర్లు అమ్మకం వలన రూ.9,600లు,అన్నదానం నిమిత్తం రూ.608282లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,00,425లు విరాళాలు 34,000లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

## అనుశ్రీని ఆదర్శంగా తీసుకోవాలి



కోవూరు, మే 13 ప్రభాతవార్త : పదవ తరగతిలో పాఠశాల స్థాయిలో 572 మార్కులు సాధించిన ఊకోటి అనుశ్రీని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని గ్రామ సర్పంచ్ డి. ప్రమీలమ్మ కొనియాడారు. కోవూరులోని ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న పరీక్షల్లో కూడా ఈ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధారాణి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## జగనన్నకు చెబుదాంకు స్పందన



**కోవూరు, మే 13 ప్రభాతవార్త** : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని పెన్నానది పరివాహక ప్రాంతాల్లో అక్రమంగా మట్టిని తరలించిన కారణంగా ఇటీవల పెన్నానదికి వరదలు వచ్చిన సందర్భంగా పోతిరెడ్డి పాలెం నీటితో మునిఇపోయిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని అక్రమ మట్టి తరలింపు ఆపాలని ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం పోతిరెడ్డి పాలెం గ్రామంలోని స్మశాన వాటిక , తదతర ప్రాంతాల్లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, ఇరిగేషన్ గ్రామ రెవెన్యూ అధికారులు పరిశీలన చేపట్టారు. నివేదికను తయారు చేసి అధికారులకు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## బ్రిడ్జి భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలి




**కోవూరు, మే 13ప్రభాతవార్త :** మహిళా రెజర్లపై బీజేపీ ఎంపీ ఫెడరేషన్ సమాఖ్య అధ్యక్షులు బ్రిడ్జి భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపులకు గురి చేయడం సిగ్గు చేటని అతనిని వెంటనే అరెస్టు చేయాలని డీవైఎఫ్ఐ నాయకులు సురేంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కోవూరులోని బజారు సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా నిర్న తెలియజేస్తున్న మహిళా రిజర్లను పోలీసులు దుర్గార్మంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటే భూషణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని , లేని పక్షంలో తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శేషయ్య, బాబు, హరి, బుజ్జన్న, మోహన్, విజయ్, చాన్‌బాషా, ఖాదర్‌బాషా, తదితరులు ఉన్నారు.

## ఎన్‌ఎస్‌ఆర్ ట్రస్టు ద్వారా 2.10 లక్షల నగదు వితరణ



**కోవూరు, మే 13ప్రభాతవార్త :** కోవూరు మండలం పెళ్లకూరు కాలనీ ప్రాంతంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అనేకమంది బాధితులు తల్లిదండ్రులను కోల్పోయిన వారు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి తమ మొర వినిపించుకున్నారు. ఈ మేరకు ఆయన స్పందించి 2.10 లక్షల మేర బ్యాంకులో డిపాజిట్ చేసిన బాండ్లను బాఇత కుటుంబాలు షేక్. సాబ్జాన్, సయ్యద్ షాను, పి. లక్ష్మి, షేక్ చాన్ బాషా, పి. పెంచలమ్మ, ఎస్ సుగుణమ్మ, కె. నవ్యశ్రీ, సీహెచ్ సుజాత, ఏ. హర్షవర్న్, కె. షారూన్ , ఆర్. పోలమ్మలకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డిపడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి కె. ప్రసాద్,, ఉన్నారు.

## సురేష్ పట్ల పోలీసుల తీరు కిరాతకం




**నెల్లూరు మే 13, ప్రభాతవార్త-వైద్యం** కావలిలో జగన్ పర్యటనకు వచ్చిన సందర్భంలో సీఎంకి వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించిన బీజేపీ నాయకుడు మొగరాల.సురేష్ పట్ల పోలీసులు వ్యవహరించిన ఈరు అతి కిరాతకంగా ఉందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి మండిపడ్డారు. శనివారం తెలుగుదేశంపార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో చేజర్ల విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్‌ను పోలీసులు కిందప దేసి, లాగడమే కాకుండా, చేతులు వంచి, అతని తలను రెండుకాళ్ళ మధ్య నొక్కిపెట్టి నులిమేడం దారుణమని ఆయన విమర్శించా డు. జగన్ పాలనలో పోలీసులు బ్రిటీష్ పాలనలో కూడా పోలీసులు వ్యవహరించలేదన్నారు. ప్రజా సమ స్యలు తెలపడం ప్రజల హక్కన్నారు. ఆ హక్కునే జగన్ హరిస్తున్నాడన్నారు. కేంద్రంలో ఉన్న నాయకుల పట్లే పోలీసులు ఇలా వ్యవహరిస్తుంటే, రాష్ట్రంలో ఉన్న నాయకుల పరిస్థితి ఏమిటన్నారు. గతంలో సీఎంలు రాష్ట్రంలో పర్యటిస్తుంటే వారు ప్రజా విజ్ఞప్తులను స్వీకరించేవారని, అందుకు భిన్నంగా జగన్ ప్రవరిస్తు న్నా డన్నారు. అర్జీలు స్వీకరించడం అటుంచితే, నాయకులను అరెస్టులు చేస్తున్నారని ఆయన ఆరోపించాడు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ నాయకులై సురేష్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసు అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

## నేడు ఉచిత వైద్యశిబిరం

**వింజమూరు,మే13ప్రభాతవార్త:** వింజమూరులోని యర్రబల్లి పాళెంలో వెలసియున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీచెన్నకేశ వ స్వామి ఆలయ సమీపంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వ హిస్తామని కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ తెలి పారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంజీవిని ఆరోగ్య రథం ద్వారా అవసరమైన ప్రతిచోట ఉచిత వైద్యశిబిరాలు నిర్వ హించి ఆప్రాంత రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమన్నారు. శిబిరంలో అనేక రకాల వ్యాధులకు పరి క్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**CHANGE OF SURNAME**

I, MOPARTHI LAKSHMI PRASANNA resident of Vengalarao Nagar, Near Kolla Forem, Kavali-524201 SPSR Nellore District, I Proposed to change my surname from **MOPARTHI LAKSHMI PRASANNA** to **NADELLA LAKSHMI PRASANNA** in my passport no **L8416380.** W/o. Venu Babu Tella. Inform objections if any to **NADELLA LAKSHMI PRASANNA**

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం




సైదాపురం మే 13 ప్రభాతవార్త రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమం త్రి నారాచంద్రబాబునాయుడుతోనే సాధ్యమని వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మేల్యే కురుగొండ్ల రామకృష్ణా తెలిపారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చాగణంరాజుపాళెం గ్రామంలో మండల టిడిపి అద్యక్షులు కట్టా మోహన్ కృష్ణారెడ్డి, తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యాక్షులు సుబ్రమణ్యంరాజు ఆద్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతు ఇదేం ఖర్మ కార్యక్రమ ంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించి రచ్చబండ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతు వైసిపి పరిపాలనలో అభివృద్ధి లేక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారని తెలిపారు. నిత్యవసర సరుకులు,కరెంటు బిల్లులు,ఇసుక, తదితర దరల పెరుగుదలపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికలలో ప్రజలు నారాచంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల సీనియర్‌నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం సియం జగన్ చేసిన మాయ మాత్రమే

**కావలి రూరల్, మే 13 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్‌రెడ్డి చుక్కల భూములను పట్టా భూములుగా మార్చిన 22/ఎ(1) నుండి డి నోటిఫికేషన్‌లో అవకతవకలు అని ఇది రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం చేసిన మాయ మాత్రమేనని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మొట్టమొదటి సారిగా అధికారికంగా కావలికి వచ్చిన సందర్భంగా కావలి టౌన్‌లో కర్ఫ్యూ వాతావరణం, చెట్లను నరకడం, మహిళా పొదుపు గ్రూపుల వారిని బలవంతంగా తీసుకురావడం, ప్రజల ను తరలించి హడావుడి చేయడం ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సియం జగన్ చుక్కల భూములను పట్టా భూములుగా మార్చి 22ఎ/(1)ఈ నుండి డి నోటిఫికేషన్‌లో మొత్తం చుక్కల భూమిని క్లియర్ చేసినట్లు చెప్పినవి అన్ని అబద్దాలని తెలిపారు. నెల్లూరు జిల్లాలో 77 వేల ఎకరాల చుక్కల భూమి వుంటే కేవలం సుమారు 43 ఎకరాలు అంటే కేవలం 60 శాతం భూములకు మాత్రమే క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కానీ జిల్లా కలెక్టర్, రెవెన్యూ వాళ్లు కేవలం 6 నుండి 7 వేల ఎకరాలకు మాత్రమే క్లియరెన్స్ ఇచ్చినట్లు మా దగ్గర సమాచారం వుందని తెలిపారు. కేవలం 20 శాతం భూములకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. దీనిపై జనసేన పార్టీ పూర్తి ఆధారాలు సేకరించి త్వరలో మా అధిష్టానం, ప్రజల ముందు వుంచబోతున్నామని తెలిపారు. కావలికి వరాల జల్లు 150 కోట్లు మంజూరు చేసినట్లు బిల్డప్ ఇచ్చేందుకు వైసిపి వాళ్ల తుమ్మలపెంట రోడ్డుకు, ముసునూర డబుల్ రోడ్డుకు అని మధ్యలోనే ఆపేసి ప్రజలకు నరకం చూపిస్తున్నారని తెలిపారు. కళుగోళమ్మ గుడి వద్ద ఫ్లైవోవర్ బ్రిడ్జికి అతిగతి లేదన్నారు. ఎమ్మెల్యే, వాళ్ళ బినామీలు దోచుకోవడం, దాచుకోవడం తప్ప కావలిని కనకపట్నం చేస్తానని చెప్పుకునే ప్రతాప్‌కుమార్‌రెడ్డి రెండు సార్లు 10 సంవత్సరాలు అధికారం ఇచ్చినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతి సారి పవన్‌కళ్యాణ్‌ను ప్యాకేజి స్టార్ అనడమే తప్ప నిరూపించే దమ్ములేదన్నారు. ఎంతో ఘాటుగా పవన్‌కళ్యాణ్ చెప్పు చూపించి చెప్పినా సిగ్గు రాలేదన్నారు. ప్రకటించిన 150 కోట్ల నిధులు ఎప్పుడు వస్తాయి, శిలాఫలకాలకే పరిమితమైన పనులు ఇక అటకెక్కినట్లేనని సియం విమానాశ్రయం ఊసే ఎత్తలేదని, భూకబ్జా, అనధికార లేఅవుట్లు వీటన్నటికి కావలి ఎమ్మెల్యే వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీతారామపురం మండలంలో కాంగ్రెస్ సంబరాలు




**సీతారామపురం మే 13 ప్రభాతవార్త** కరా ్నటకలో జరిగిన అసెంబ్లీ ఎన్ని కలలో కాంగ్రెస్‌పార్టీ సాధించిన విజ యంపై మండల కాంగ్రెస్‌నేతలు హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్‌పార్టీ మండల కన్వీనర్ కాణాల హజరత్తయ్య ఆద్వ ర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కా ర్యకర్తలకు కేకు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బిజెపి వ్యతిరేఖ విధానా లకు ప్రజలు విసుగు చెందారని దేశంలో మార్పును ప్రజలు కోరుతున్నారని దాని తొలి అడుగు ప్రయత్నమే కర్నాటక ఎన్నికలలో కాంగ్రెస్ గెలిచిందని తెలిపారు. ఇదే తరహాలో రాబోయే 2024 ఎన్నికలలో యూపిఎం కూటమి అధికారంలోకి వస్తుందని నరేంద్రమోడీ ప్రభుత్వం గద్దె దిగుతుందని ఆయన జోస్యం చెప్పారు. కర్నాటక ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాణాల ఖాజావలి ,అమీర్‌బాబు, మోషా, అనిలపోగు బాలయ్య, అనిలపోగు యోబు, కె ఇజ్రాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలంతా ఏకమైతేనే హక్కులు సాధించవచ్చు



కోటూరుపాడు(రాపూరు),మే13ప్రభాతవార్త మాదిగలంతా ఏకమై పోరాటాలు చేస్తేనే మన హక్కులు సాధించుకోవచ్చని వెంకటగిరి నియో జకవర్గంఎమ్మార్పిఎస్ ఇన్‌చార్జ్ గోవిందు రంగయ్య తెలిపారు. గడప గడపకు ఎమ్మార్పిఎస్ కార్యక్రమంలో బాగంగా రెండవ రోజైన శనివారంసిద్దవరం పంచాయితీలోని కోటూరుపాడు గ్రా మంలో మండల ఎమ్మార్పిఎస్ ఆధ్యక్షుడు మద్దూరు శ్రీనివాసులు ఆద్వర్యంలోనిర్వహించారు. ఈ సంద ర్భం గా గోవిందు రంగయ్య ఇంటింటికి తిరిగి మాదిగ మండల పరిషత్ ఆధ్యక్షురాలు కుమ్మరగుంటప్రసన్నకు జరి గిన అవమానాన్ని, మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వకపోవడాన్ని మాదిగ మహిళలకు, మాది గపె ద్దలకు వివరించారు. మాదిగ జాతి మొత్తం సంఘటితం కాకపోతే భవిష్యత్తులో మాదిగలకు ఉనికే ప్రశ్నార్ధకంగామారుతుందన్నారు. మాదిగ మహిళలను అవమానించి, రాజకీయ ప్రాధాన్యత ఇవ్వని పార్టీలు మాదిగ పల్లెల లోకివచ్చి ఓటు అడిగే నైతిక హక్కు లేదని వీరికి విలువలువుంటే మాదిగలను ఓట్లు అడగరాదని అన్నారు. ఎమ్మార్పిఎస్ నాయకులు సర్వేపల్లి శ్రీను,కదిరి తిరిపాల్, శాసం మోహన్, తదితరులన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన 4కుటుంబాలు




**కందుకూరు,మే13,ప్రభాతవార్త** మండల పరిధిలోని పెదమో పాడు గ్రామానికి చెందిన 4 కుటుంబాల వారు శనివారం వైసీపీని వీడి టిడిపిలో చేరా రు.కందుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఇంటూరి నాగే శ్వరరావు సమక్షంలో వారు టిడిపిలో చేరారు.నాగేశ్వరరావు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ప్రస్తుత వైసీపీ పాలన దారుణంగా ఉందని,గ్రామాల్లో అభివృద్ధి అన్నమాటే లేదని,తిరిగి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయి తేనే రాష్ట్రం బాగుపడుతుందనే ఉద్దేశంతో టిడిపిలో చేరుతున్నామని పెద్దమోపాడు గ్రామానికి చెందిన బెల్లం కొండ వెంకటేశ్వర్లు,బెల్లంకొండ సురేష్,తన్నీరు మహేంద్ర,యనమల మాలకొండయ్య తెలిపారు.అందరూ కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నాగేశ్వరరావు వారికి సూచించారు. మండలపార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య,గ్రామపార్టీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు,మండల యువత అధ్యక్షులు రావుల రవి,మండల బీసీసెల్ అధ్యక్షుడు బెల్లంకొండ సింగయ్య పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ విజయం పట్ల హర్షం

**బిట్రగుంట, మే 13 ప్రభాతవార్త** కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్ళపల్లి సురేష్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజ యం ప్రజాస్వామ్యంలో నైతిక విజయంగా ఆయన పేర్కొన్నారు. త్వరలో దక్షిణాది రాష్ట్రాలైన తెలంగా ణా, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే తరహా ఫలి తాలు వుంటాయని ఆయన జోస్యం చెప్పారు. ఇప్పటికే ఆయా రాష్ట్రాలలో కూడా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని దీంతో ఎన్నికల ఫలితాలు శుభసంకేతంగా పేర్కొన వచ్చునని తెలిపారు.










## 12 గంటలు కొనసాగిన హనుమాన్ చాలిసా పారాయణం



కోవూరు, మే 13ప్రభాతవార్త : కోవూరులోని శ్రీ వీరాంజ నే యస్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్స వాల సంద´ర్భంగా శనివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 12 గంటలపాటు హనుమాన్ చాలీసా పా రాయణం నిరాటంకంగా సాగింది. 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణాన్ని హనుమాన్ భక్త బృందం సభ్యులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.










## రైతుల పాలిట అపర భగీరధుడు జగన్‌మోహన్‌రెడ్డి



**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** గత సంవత్సరాలుగా పరిష్కారం కాని చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం ఇవ్వమే కాకుండా వాటికి సంబంధించి పూర్తి హక్కులను రైతులకు అందించి రైతుల హృదయాల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొలువైనారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పీఆర్ కాలనీ ప్రాంతంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రానికి 9 సంవత్సరాలు, కొత్త రాష్ట్రానికి 5 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వెలగబెట్టిన చంద్రబాబునాయుడు ఈ చుక్కల భూముల సమస్యలకు పరిష్కారం చూపలేదన్నారు. అయితే పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి రైతుల ద్వారా ఈ చుక్క భూముల సమస్యలు విని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వీటికి శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 2.60 లక్షల ఎకరాల చుక్కల భూములకు నిషేదిత జాబితా నుంచి తొలగించి పూర్తిహక్కులను రైతులకు అందించి రైతుల పక్షపాతిగా నిలిచిపోయారన్నారు. నెల్లూరు జిల్లాలో 43,270 ఎకరాలకు, కోవూరు నియోజకవర్గంలో 2673 ఎకరాల చుక్కల భూములకు పరిష్కారం చూపించి కావలిలో జరిగిన బహిరంగ సభలో రైతులకు దీనికి సంబంధించిన పత్రాలను పంపిణీ చేశారన్నారు. చెప్పిన మాటకు కట్టుబడిన నాయకులు రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డిలే అని, ఇప్పటికే ప్రజలు వీరిరువురిని తమ హృదయాల్లో నిలుపుకున్నారన్నారు. పప్పు బాబు ఎన్ని పాదయాత్రలు చేసినా, దత్త పుత్రుడు ఎన్ని మాట్లాడినా ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అని , ఇప్పటికే ఆ విషయాన్ని ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఒక్కో కుటుంబానికి ఏమేమి లబ్ది పొందిందో స్వయంగా తెలుసుకునేందుకు వీలు పడిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ ఎం. పద్మజ, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వివిధ శాఖల ఏఈలు జగదీష్, పరమేశ్వరలింగం, వెంటేశ్వర్లురెడ్డి, ఏపీఎం వెంకటస్వామి, నేతు చిరంజీవి, కె. ప్రసాద్, అంజన్‌రావు, సుబ్బారెడ్డి, కృష్ణయ్య, సీహెచ్ ప్రసాద్, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## థైరాయిడ్ బ్రెస్ట్‌లకు ఉచిత చికిత్సా శిబిరం



**నెల్లూరు మే 13, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో థైరాయిడ్, రొమ్ము సంబంధిత సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక ఉచిత వైద్య చికిత్సా శిబిరాన్ని ఈనెల 15 నుండి జూన్ 14వరకు నిర్వహిస్తున్నట్లు ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆ ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు డాక్టర్ ఫీజుతోపాటు దాదాపు రూ.2వేల 500వందల విలువ చేసే పరీక్షలను ఉచితంగా పొందవచ్చన్నారు. అలాగే రొమ్ము సంబంధిత సమస్యలతో బాధపడేవారు డాక్టర్ ఫీజు, సుమారు రూ.15వందల విలువైన పరీక్షలను ఉచితంగా పొందవచ్చాన్నారు. అదేవిధంగా ఆపరేషన్లు అవసరమైనవారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తిగా వైద్యాన్ని అందిస్తామన్నారు. శరీరంలో ప్రధాన గ్రంథుల్లో థైరాయిడ్ ఒకటని, ఇది మానవ శరీరంలో ప్రధాన పాత్రను పోషిస్తుందన్నారు. రొమ్ములో నొప్పి, అప్పుడప్పుడూ స్రవాలు విడుదల కావడం, రొమ్ములో గడ్డల సమస్యలు, ఆకృతిలో తేడాలు ఉన్న వారికోసం ప్రత్యేక బ్రెస్ట్‌కినిక్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ ప్రత్యేక క్లినిక్ ద్వారా సేవలు పొందగోరేవారు ఆసుపత్రిలో జనరల్ విభాగం ఓపి బ్లాక్‌లోని నాల్గవ అంతస్తులోని జనరల్ సర్జరీ విభాగంలో సంప్రదించవచ్చన్నారు. ఈ శిబిరం సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 9640100555, 7331170063 నంబర్లలో సంప్రదించవచ్చున్నారు. ఈ సమావేశంలో ఆ ఆసుపత్రి జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ వి.మహీధర్‌రెడ్డి, ప్రొఫెసర్లు డాక్టర్ కె.లక్ష్మీసంపత్, డాక్టర్ జివి.ప్రకాష్, డాక్టర్ వెంకటహరీష్‌లు పాల్గొన్నారు.

## హిట్లర్‌ని తలపిస్తున్న జగన్



**నెల్లూరు మే 13, ప్రభాతవార్త-వైద్యం** ప్రపంచవ్యాప్తంగా ప్రజలను హింసించడంలో పేరుమోసిన హిట్లర్‌ని వైసీపీ అధినేత, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపిస్తున్నాడని, భారతీయ జనతా పార్టీ ఓబీసీ రాష్ట్ర నాయకుడిని ఒక డీఎస్పీ రెండు కాళ్ళ మధ్య మెడను పట్టుకుని నులిమేస్తున్నాడంటే జగన్ పరిపాలన హిట్లర్‌ని తలపిస్తుందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి.సురేష్‌రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం నగరంలోని రామ్మూర్తినగరలో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అధ్యక్షతన విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ కొంతమంది రక్షకభటులు వైసీపీ నేతలకు తాబేదారులుగా వ్యవహరిస్తున్నారని చూసి మిగతా పోలీసులు కూడా అలాగే తయారైతే ప్రజలకు న్యాయం జరిగేదెలాని ఆయన ప్రశ్నించారు. ఎక్కడికైనా రాష్ట్రంలో సీఎం పర్యటనకు వస్తే అక్కడ ప్రజా సమస్యలను తెలిపేందుకు కొద్ది సమయాన్ని ఆ జిల్లా కలెక్టర్, ఆ ప్రాంత ఆర్డీఓలు ఏవరైనా విజ్ఞప్తులు సీఎంకి అందించేందుకు ఏర్పాట్లు చేస్తారని, అయితే అందుకు విరుద్ధంగా సీఎంను కలిసేందుకు వచ్చేవారని పోలీసులు అడ్డుకుని అరెస్టులు చేయడం చరిత్రలో ఇప్పటి వరకు ఎప్పుడూ జరగలేదన్నారు. వైసీపీ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా కాలరాసిందన్నారు. సీఎం పర్యటన ఏప్రాంతంలో అయినా జరిగితే ప్రతిపక్ష నాయకులను అరెస్టులు, గృహనిర్భందంలో పెట్టడం, కర్ఫ్యూ విధించడం లాంటి పనులను వైసీపీ వారికి ఆనవాయితీగా మారిందన్నారు. జగన్ వరద సమయాల్లో కూడా బాధితులు కూడా ఆయనన్ని కలిసే పరిస్థితి ఉండడం లేదని ఆయన ఆరోపించారు. కావలిలో రూ.100కోట్లదాకా ఇసుక, మట్టిలాంటి వాటిపై దోపిడి జరిగిందన్నారు. సీఎం పర్యటనకు వస్తే ఆ కార్యక్రమాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తారని, దానికోసం ఎమ్మెల్యే రామిరెడ్డి.ప్రతాప్‌కుమార్‌రెడ్డి బ్రాందీషాపుల నుండి సుమారు రూ.60లక్షలు వసూలు చేయడం దారుణమని ఎమ్మెల్యే అవినీతికి మారుపేరుగా తయారైయ్యారన్నారు. ఇలాంటి దోపిడీదారులకు పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రజల ధనంతో జీతాలు తీసుకుంటూ, కొంతమంది ఎస్పీలు, కలెక్టర్లు ప్రజా వ్యతిరేకులుగా వైసీపీ చేస్తున్న అవినీతి, అరాచకాలకి సాక్షిబూతులుగా తయారై, వారికి తొత్తులుగా మారిపోతున్నారని తీవ్రంగా విమర్శించారు. వెంకటరమణ అనే డిఎస్పీ అప్రజాస్వామికంగా మొగరాల.సురేష్‌ని అత్యంత కిరాతకంగా గొంతు నులమడమేమిటని ఇది దుర్మార్గమని మండిపడ్డారు. వైసీపీ త్వరలోనే శంకరగిరి మాన్యాలు పట్టకతప్పదని, వారికి ఊడిగం చేస్తున్న వదలబోమని ఆయన హెచ్చరించారు. వైపీసీకి మద్ధతు తెలుపుతూ బీజేపీ నాయకులపై దాడికి పాల్పడుతున్న ఉద్యోగులపై తమదైన శైలిలో తగిన గుణపాఠం చెపుతామని ఆయన హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్సీ వాకాటి.నారాయణరెడ్డి మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి ప్రజలతో మమేకమై వైసీపీ చేస్తున్న దోపిడి, ఇసుక, మట్టి, సిలికాలాంటి మాఫియా గురించి ఆరా తీసి చార్జిషీట్లు దాఖలు చేయనున్నామన్నారు. అలాగే దాడులు, హత్యలు, మానభంగాలు, అన్యాయాలు, అక్రమాలకు గురైనవారిని గుర్తించి వాటిపై చార్జిషీటు దాఖలు చేసి ఆయా ప్రాంతాల పోలీసుస్టేషన్ల పరిధిలో పిర్యాదులు అందిస్తామని ఆయన వెల్లడించారు. వైసీపీ చేస్తున్న నిర్వాకాలను ప్రజలకు తెలియచేసేందుకు ఈ చార్జిషీటు కార్యక్రమాన్ని చేపట్టమని చెప్పారన్నారు. మండల, నియోజకవర్గ, కేంద్ర స్థాయిలలో చార్జిషీటులు దాఖలు చేసి పోలీసుస్టేషన్లలో అందిస్తామన్నారు. కావలిలో సీఎం పర్యటన ఏర్పాట్లు చేయాలని చెప్పి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి దాదాపు మూడు కోట్లుదాకా రెస్టారెంట్లు, బ్రాందీషాపుల వారి దగ్గర దండుకున్నాడని ఇది నిజమని దానిని తాను నిరూపించగలనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్‌రెడ్డి ఆరోపించాడు. నీదమ్ముంటే అది నిజం కాదని నువ్వు నిరూపించగలవాని రామిరెడ్డి.ప్రతాప్‌కుమార్‌రెడ్డికి సవాల్ చేశాడు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాకు.విజయలక్ష్మి, పి.సురేంద్రరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి.ఆంజనేయరెడ్డి, రాష్ట్ర నమామి గంగే ప్రముఖ్ మిడతల.రమేష్, బట్టె.శ్రీనివాసులు, యర్రబోలు.రాజేష్, కాయల.మధు, కుడుముల.గిరికూమార్‌గౌడ్, చిన్నారెడ్డి.శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమత్ గాయత్రి హోమం



**కోవూరు, మే 13ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో హనుమత్ గాయత్రి హోమాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో విశ్వక్సేన ఆరాధనం, పుణ్యాహవనం, పంచగవ్యారాధన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలు జి. ఏడుకొండలు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రదాన అర్చకులు నాగరాజాచార్యులు, రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## సియం జగన్‌రెడ్డి మోసపూరిత వాగ్దానాల్ని ప్రజలు నమ్మొద్దు



**కావలి, మే 13 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మోసపూరిత వాగ్దానాల్ని ప్రజలు నమ్మవద్దని, ఇటువంటి ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాలేపాటి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాన్ని పరిపాలించిన ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాం కానీ ఇటువంటి సియంను చూడలేదన్నారు. జగన్‌రెడ్డి అమలు చేస్తున్న జీవోలను న్యాయస్థానం కొట్టేస్తుంటే ఆయన ఆలోచనా విధానాలు అర్దమవుతాయని ఎద్దేవ చేశారు. ప్రజలు జగన్ పరిపాలనను తిరస్కరిస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు పరిపాలన రావాలని కోరుకుంటున్నారన్నారు. నిన్న కావలికి వచ్చిన సియం జగన్మోహన్‌రెడ్డి 150 కోట్లు కావలి అభివృద్ధికి ప్రకటించడం హాస్యాస్పదంగా వుందన్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో తుమ్మలపెంట రోడ్డు, బట్లదిన్నె రోడ్డు, తాళ్ళపాళెం రోడ్డు పనులు చేయలేకపోయి ఈ రోజు మోసపూరిత వాగ్దానాలు ప్రజలకు ఇవ్వవద్దని ఆయన హితవు పలికారు. ముఖ్యమంత్రి కావలికి వచ్చిన రోజు గ్రావెల్ అవినీతి గురించి పత్రికలలో వచ్చిందని ఇది చూడలేదా అని ఆయన సియంని ప్రశ్నించారు. కావలిలో గ్రావెల్ మాఫియా ఎవరంటే చిన్న పిల్లవాడిని అడిగినా కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పేరు చెబుతారని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందే తెలుగుదేశం పార్టీ అని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకొని వైసిపి నాయకులు మాట్లాడాలని ఆయన హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, జిల్లా రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు,మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రహీం, 31వ వార్డు ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్, కోవూరు వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాపూరులో హనుమజ్జయంతి వేడుకలు



రాపూరు,మే13ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగు సెంటర్‌లో వున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీశ్రీశ్రీఅయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రాంగణంలో వున్న శ్రీ అభయాంజనేయస్వామి వారి విగ్రహం వద్ద ఆదివారం హనుమజ్జయంతివేడుకలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వా హకులు తెలిపారు. ఇందులో బాగంగా ఉదయం అభిషేకం,ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం 5 గంటలకు 30 అడుగుల అభయాంజనేయ స్వామివారి విగ్రహానికి పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, తమలపాకులు, గంగాజళంతో ప్రత్యేకంగా క్రేన్ ద్వారా అభిషేకంనిర్వహించడం జరుగుతుందని, అనంతరం అన్నదాన కార్యక్రమం దేవులపల్లికి చెందిన భజన గురువు వెంకటేశ్వర్లుఆధ్వర్యంలో చెక్క భజనా కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామివారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. స్వామి వారికి నిర్వహించేఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా రెగడపల్లి గ్రామానికి చెందిన అంజనేయులు నాయుడు దంపతులు వ్యవహరిస్తున్నారు.

## విద్యార్దులకు వేసవి శిక్షణా తరగతులు ఒక వరం




**రాపూరు,మే13ప్రభాతవార్త** విద్యార్దులకు గ్రంధాలయాలలో వేసవి సెలవులలో నిర్వహించే వేసవి శిక్షణా తరగతులు ఒక వరమని పలువురువ్యాఖ్యానించారు. వేసవి శిక్షణా తరగతులలో బాగంగా శనివారం గ్రంధాలయానికి వచ్చిన విద్యార్దులకు పలువురువక్తలు పుస్తక పఠనం ద్వారా చేకూరే ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా పుస్తకాలు చదవడంద్వారా వారిలో విజ్ఞానం పెరుగుతుందని,ప్రపంచంలో ఎమి జరుగుతుంది అన్న విషయాలు అర్ధమైతాయిని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయం అధికారిని ధనమ్మ, సహాయకుడు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.